# బలహీనుల విమోచకుడు బలవంతుడు

***పురాతనమైన పొలిమేర రాతిని తీసివేయకుము తల్లిదండ్రులు లేని వారి పొలములోనికి నీవు చొరబడకూడదు వారి విమోచకుడు బలవంతుడు ఆయన వారి పక్షమున నీతో వ్యాజ్యేమాడును. సామెతలు 23:10,11.***

పొలిమేర రాయి మనిషియొక్క హద్దులను సూచిస్తూంటుంది. ప్రతీ మనిషికి కొన్ని హద్దులు ఉంటాయి. ప్రతీ ఒకరు వారి వారి హద్దులలో ఉండాలి. అపోస్తులుడైన పౌలు కూడా పరిచర్యలోని హద్దులను/పొలిమేరను గూర్చి 2.కొరింధీ 10:11,12లో మాట్లాడు చున్నాడు. హద్దు మీరి ప్రవర్తించు వారెవరైనా శిక్షార్హులే. **"Tresspassers will be prosecuted"** అనే బోర్డు మనం చాలా చోట్ల చూస్తుంటాము. అది బైబిలు లోని మాటే. బలహీనుల విషయంలో బలవంతులు హద్దులు మీరుతూ ఉంటారు. బలహీనులు ఏమీ చేయలేని స్థితిలో వారి విమోచకునికి మొర్రపెట్టుకుంటారు. అయితే బలహీనుల విమోచకుడు బలవంతుడు అనే సంగతి వాళ్ళమీదకి వెళ్ళేవాళ్ళకి తెలియదు. కాని ఆయన వారితో వ్యాజ్యమాడునపుడు వాళ్ళు దానిని గుర్తిస్తారు. బలహీనులపై అంధికారంచేయడం తప్పు అని బైబిలు బోధిస్తుంది. న్యాయాధిపతులను కూడా ఆయన బేధాభిప్రాయం చూపకుండా బలహీనులకు సక్రమమైనన్యాయం అందించమని వ్రాయబడింది. బలహీనుల జోలికి వెళ్ళి ఎలా శిక్షించబడ్డారో వాక్యం ద్వారా చూద్దాం.

1. దావీదు అలసటనొంది బలహీనముగా ఉన్నాడని గ్రహించిన దుష్టుడైన అబ్శాలోము దావీదు మీదికి లేచి నాశనం అయ్యాడు: ॥ సమూ 17:1-18:17
2. సమూయేలు దహనబలి అర్పించుచున్న సమయంలో ఫిలిష్తీయులు ఇశ్రాయేలు మీదికి యుద్ధానికి వచ్చి వారి విమోచకుడైన యావె ద్వారా హతముచేయబడ్డారు 1 సమూ. 7:10,11.
3. ప్రయాసపడి అలసియున్న సమయంలో ఇశ్రాయేలీయులను వెనుక దెబ్బ తీసిన అమాలేకీయులను వారి విమోచకుడు జ్ఞాపకం చేసుకొని వాళ్ళ పేరునే తుడిచివేసాడు. ద్వితీ 25:17-19, 1 సమూ 15:2,3. నిర్గమ 17:8-16.
4. పార్టీ ఫిరాయించి దుష్టులతో చేయికలిపిన భక్తుడైన అహీతోపెలు దావీదు యొక్క ప్రార్ధనతో ఎలా ఉరిపెట్టుకుని చనిపోయాడో మీరే చదవండి. 2 సమూ 15:30,31, 16:23, 17:14,23. (కష్టసమయాల్లో భక్తులు, అండగా ఉండవలసినవారు కూడా సాతానుతో కలసిపోతారు. అయినా మన విశ్వాసం మనం వదులుకోకూడదు. ఇలాంటి సమయాల్లో ఏమనిషినీ నమ్మకూడదు. పూర్తిగా ఆయన మీద ఆదారపడి జీవించాలి.)
5. యెజెబేలు మహారాణి బలహీనుడైన నాబోతుపై అన్యాయం చేసి తన ద్రాక్షతోటను వశపర్చుకుంది. చాలా క్రూరంగా అతన్ని హింసించి చంపించింది. కాని రాణి ఎలా చచ్చిందో/చంపబడిందో మీకు తెలుసుగదా! నాబోతు యొక్క విమోచకుడు బలవంతుడు గనుకనే యెజెబేలు చాలా నీచాతినీచంగా చంపబడింది. 2రాజులు 9:33-37

6. దీనా విషయంలో షెకెము రాజు చేసినది చూస్తున్నాం అదికాండం 34:2,31,25,26 ఆ రాజు ఆ దేశనివాసులు కత్తివాత చేత హతం చేయబడ్డారు.
7. తమ్ముడైన హేబెలును చంపి అన్న కయీను శపించబడి దేశదిమ్మరి అయ్యాడు. ఆది 4:12

కొంచెం బలం ఉంటే చాలు బలహీనులను చాలా నీచాతినీచంగా చూస్తారు. కొంచెం అందంగా ఉంటే చాలు ఇక పట్టుకోలేము. మెలికలు తిరిగేస్తారు. కొంచెం డబ్బు ఉంటేచాలు మిగతా వాళ్ళేవరూ కనపడరు. స్వార్థం, మోసం అసూయ బుద్ధులుంటే రక్తసంబంధాలను కూడా వదులేసుకుంటారు. స్థితిగతులను బట్టి ఎదుటి వారిని హీనంగా చూస్తుంటారు. కాని బలహీనుల విమోచకుడు బలవంతుడు. గర్వం నాశనానికే నడుపుతుంది. నీవు ఏ కొలత కొలుస్తావో అదే విధంగా నీకు కొలవబడుతుంది. నీవు ఏమి విత్తుకుంటావో అదే నీవు కోసుకుంటావు. నీవు చేసినదే నీ నెత్తి మీదికి నీవు తెచ్చుకుంటావు.

శరీరాన్ని బట్టి, డబ్బును బట్టి, పదవిని బట్టి, పొంగిపోకండి. ఒక నిమిషంలో మీ బ్రతుకు తారుమారు అయ్యిపోగలదు(ధనవంతుడు-లాజరువలె). నేను సర్వదా దొరసాని గానే ఉంటాను, నాకు ఏ శోకమూ ఉండదు అని భ్రమపడింది ఒకామె. క్షణంలో ఎగిరిపోయింది. యెషయా 47:7,8,9; యావె ఉగ్రత దినమున మీ వెండి, బంగారములు మిమ్ముని రక్షించజాలవు. (జెఫన్యా 1:18) భర్తకు పుట్టు రోషము మహా రౌద్రము గలది. ప్రతీకారము చేయుకాలమందు అట్టివాడు కనికరపడడు. ప్రాయశ్చిత్తమే మేమైనను నీవు చేసినను వాడు లక్ష్యపెట్టడు. ఎంత గొప్ప బహుమానములు నీవిచ్చినను వాడు ఒప్పుకొనడు. సామెతలు 6:34,35; బిడ్డల తల్లిని గొడ్రాలుగా చేయగలడు. గొడ్రాలును బిడ్డల తల్లిగా చేయగలడు. (1 సమూ 2:5); నోరుంది గదా అని వెదవవాగుడు వాగితే నోటికి తాళం వేసేస్తాడు. శాశ్వతంగా మూసేస్తాడు. నాలుక ఉంది గదా అని నీ యిష్టం వచ్చినట్లు అడిస్తే కోసేస్తాడు. జాగ్రత్త. కళ్ళు ఉన్నాయి కదా అని పనికిమాలిన చూపులు చూస్తే పెరికి వేస్తాడు. శరీరం ఉంది గదా అని ఉద్రేకపడకు. సరిగ్గా 4 విరోచనాలు పట్టుకుంటే తెల్లవారే సరికి నీవు క్లోజ్ అయ్యిపోతావు. నీ శరీర డంబం ఎగిరిపోయినట్లే. ఏదో కీడు చేయాలని నీవు తలంచక ముందే యుద్ధారంభంలోనే నీవు కూలిపోగలవు. యావెకు భయపడి జీవించండి.

జీవముగల ఎలోహీం చేతిలో పడుట బహు భయంకరం అని గుర్తెరిగి జీవించాలి. బలహీనుల జోలికి వెళ్ళకండి వారి విమోచకుడు బలవంతుడు మిమ్ముని చీల్చి చెండాడుతాడు. ***బలహీనుల విమోచకుడు బలవంతుడు.***

## ఎందుకు వేర్రైపోతారు?

| | |
|---|---|
| 1. స్వేచ్ఛాను సారులు గనుక | సామెతలు 18:1 |
| 2. పిరికివారు గనుక | ద్వితీ 20:4 |
| 3. ముందుకు సాగలేరు గనుక | యిర్మీయా 7:24 |
| 4. కఠినమైనవి వినలేరు గనుక | యోహాను 6:60 |

5. లెక్కైన జ్ఞానమునకు విరోధులు గనుక సామెతలు 18:1
6. పదవులు కావాలి గనుక 3 యోహాను 9
7. డబ్బుకి ప్రలోభపడువారు గనుక మత్తయి 26:15
8. వాక్యాను సారులతో కలిసి ఉండలేరు గనుక హెబ్రీ 4:2
9. స్వంత పనులలో ఉండాలి గనుక లూకా 10:41
10. శోధనలు తట్టుకోలేరు గనుక నిర్గమ 16:2,3
11. దొంగలతో ఒప్పందం కుదుర్చుకున్నారు గనుక మత్తయి 26:15,16
12. బోధకు తట్టుకోలేరు గనుక యోహాను 6:60
13. భయము, వణుకు గలవారు గనుక న్యాయాధి 7:3
14. వాక్కుకు సరిపోరు గనుక న్యాయాధి 7:5
15. తప్పులను సమర్థించుకొనువారు గనుక అ॥ కార్య 15:38,39
16. మొదటి విశ్వాసమును, ప్రేమను చెరుపుకుంటారు గనుక ప్రకటన 2:4
17. స్వార్థపరులై సాకులు చెప్పుకుంటారు గనుక లూకా 14:18-20
18. వాక్య సంబంధులు కారు గనుక 1 యోహాను 2:19
19. కంటికి యింపుగా ఉన్నవాటిని ఆశించు వారు గనుక ఆది 13:10,11
20. ఒక సంస్థలో సెటిల్ అయ్యిపోయారు గనుక న్యాయాధి 17:10, 18:18,19
21. విస్తారమైన ధనము కలిగినవారు గనుక ఆది 13:6
22. శరీర సంబంధులు గనుక గలతీ 4:29
23. ఇహలోక స్నేహితులు గనుక 2 తిమోతి 4:10
24. శ్రమలు, హింసలు, తట్టుకోలేరు గనుక మత్తయి 13:21
25. ఐహిక విచారము, ధనమోసం కలిగినవారు గనుక మత్తయి 13:22


వివరములకు సంప్రదించండి :

**A.O.T.L.E**

మలికిపురం - 533 253, ఫోన్ : 08862 - 227613 సెల్ : 9908831613